

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 344 | హైదరాబాద్ | ఆదివారం | 01-06-2025 | పేజీలు: 08


# ఈగ కూడా వాలనివ్వను

## కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్

మరొక కన్ను తెలంగాణ జాగృతి

కాళేశ్వరం కమిషనా? కాంగ్రెస్ కమిషనా?

తెలంగాణ వాదాన్ని నిలబెట్టింది జాగృతి

బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో చూపిస్తాం

గోదావరిలో తెలంగాణ వాటాను కాపాడాలి

లేదంటే జాగృతి పవర్ ఏంటో చూపిస్తాం

రేవంత్.. ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడు

ఆయనకు సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదు

ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం




హైదరాబాద్ జూన్ 01 (ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు.కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఒక కన్ను అయితే, తెలంగాణ జాగృతి మరొక కన్ను అని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. శనివారం కవిత హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన ఇంటికి సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీ బాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, గోదావరి జలాల్లో 200 టీఎంసీల

..మిగతా 2లో

# గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్

ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలి

దేవాలయాలు, కళాశాలల్లో గోశాలలు నిర్మించాలి

ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ




# కాంగ్రెస్ వంద రోజుల్లో

## అరు గ్యారంటీలని అటకెక్కించింది..

బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు

వరిధాన్యానికి బోనస్ ఇస్తానని సన్నధాన్యానికే బోనస్ ఇస్తుంది






# సన్నాలకు బోనసేది?

ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు

రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు

ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు

ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న విత్తన కంపెనీలు

రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి







# పొలిటికల్ మీటింగ్సేనా?

ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టరా?

ఏడాదిన్నర కావస్తున్నా పట్టించుకోరా?

రెండు నెలల్లో మంచినీరు ఇవ్వాలి

లేదంటే జల మండలిని ముట్టడిస్తాం

పీసీసీ ప్రెసిడెంట్‌కు పరిపక్వత లేదు

ఎంపీ ఈటల రాజేందర్

# ధైర్యం లేదా?

**దిగజారుడు రాజకీయాలు సిగ్గు చేటు**

**సూటిగా ఎదుర్కొనే దమ్ములేదా?**

**మీ లాగా చిల్లర రాజకీయాలు చేయను**

**పీసీసీ చీఫ్‌పై మాజీ మంత్రి హరీశ్ ఫైర్**

హైదరాబాద్ జూన్ 01 (ప్రజాక్షేత్రం):

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తనను సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో

..మిగతా 2లో



# పొగచూరుతున్న బతుకులు

పొగాకుతో ఏటా 13లక్షల మరణాలు

దేశంలో 25 కోట్ల మంది వినియోగం

క్యాన్సర్‌తో కుటుంబాలు ఛిన్నాభిన్నం





www.PrajaKshetramdaily.com

WWW.PRAJAKSHETRAMDAILY.COM

# ఈగ కూడా వాలనివ్వను



**మొదటిపేజీ తరువాయి**

హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు. ప్రతీ ఏడాది 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తున్నందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణను చేసినందుకా? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టినందుకా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా? అని నిలదీశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకే నోటీసులు ఇచ్చినట్లని స్పష్టం చేశారు.

**రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలి**

కేసీఆర్ తెలంగాణ సోయితో పరిపాలన చేశారని కవిత చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలని, అమరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులులర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదన్నారు. తెలంగాణ గ్రహచారం బాగలేక తెలంగాణకు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని మండిపడ్డారు. కేసీఆర్ పిడికిలికెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ వాళ్లు అధికారంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సంబంధం లేని రాజీవ్ గాంధీ పేరు పెట్టడం సరికాదని, అమరులు శ్రీకాంతా చారి లేదా యాదిరెడ్డి లేదా ప్రజాకవి కాళోజీ లేదా మాజీ ప్రధాని పీవీ పేరు పెట్టాలని సూచించారు. జాగృతి సంస్థను ప్రారంభించి దాదాపు 18 సంవత్సరాలు కావస్తున్నదని, తెలంగాణ ప్రజలకు సంబంధించి ఏ అంశంపై అయినా బలంగా గొంతెత్తిందని వివరించారు.

**ఎందుకు సీఎం అంత బలహీనంగా ఉన్నారు**

తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి నీళ్లు తరలించాలనుకుంటున్నా సీఎం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. ఎందుకు సీఎం అంత బలహీనంగా ఉన్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టాలని ప్రతిపాదించారని, కానీ, ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్ఛంపల్లి నుంచి చేపడుతామని చెప్పిందని వివరించారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు. గోదావరి నీళ్లను తెలంగాణకు శాశ్వతంగా దూరం కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని సూచించారు. తెలంగాణ కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం దారుణమని మండిపడ్డారు. 8 మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం నుంచి ఒక్క రూపాయిని తీసుకురాలేదని, ఆంధ్రప్రదేశ్ నీళ్లు తరలించుకుపోతుంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్‌ను చూపిస్తామన్నారు. బీసీ బిల్లును కేంద్రం డీప్ ఫ్రిడ్జ్‌లో పెట్టే ప్రయత్నం చేస్తే బీజేపీకి సెగ తాకే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైల్ రోకో వంటి కార్యక్రమాన్ని చేడుతామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని, మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలు సాధించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

# ధైర్యం లేదా?

**మొదటిపేజీ తరువాయి**

ఉండి చిల్లర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పీసీసీ వ్యాఖ్యలపై హరీశ్ రావు శనివారం 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారన్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు, నిజం అయిపోవన్నారు. పెళ్ళిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గానీ ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడనని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్‌కు సూచించారు.

**రాష్ట్రంలో కరెంటు కోతలు**

రాష్ట్రంలో కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు ఆస్పత్రిలో ఉన్న జనరేటర్ పని చేయదు, చివరకు సెల్ ఫోన్ లైట్ వెలుతురులో చికిత్స చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. 300కు పైగా పేషెంట్లు వచ్చే జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పరిస్థితి ఇలా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇతర ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా పాలన పడకేసిందని మండిపడ్డారు. పేదలకు వైద్యం అందకుండా పోతున్నది, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గాలిలో మేడలు కట్టడం మానేసి, కనీస సౌకర్యాలు కల్పించండి అని సూచించారు.

# సన్నాలకు బోనసేది?

- ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు
- ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు
- ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న విత్తన కంపెనీలు
- రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి

**హైదరాబాద్ జూన్ 01(ప్రజాక్షేత్రం):**

సన్నరకం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు ఆ విషయాన్ని మరచిపోయింది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో గత రెండునెలలుగా కొనుగోళ్లు జరుగుతున్నా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క రైతుకు కూడా సన్నాలకు బోనస్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నది. వానకాలం పంటలు వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైన తరుణంలో బోనస్ డబ్బుల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి.. తాము అదనపు రేటు ఇవ్వబోమంటూ సీడ్ కంపెనీదారులు కొర్రీలు పెడుతున్నారు. దీంతో రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. బోనస్ ఇస్తారా? ఇవ్వరా? ఇస్తే ఎప్పుడిస్తారన్న దానిపై అధికారులు, ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే బోనస్ రూపంలో రైతులకు రూ.87.65 కోట్ల బోనస్ రావాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి.

**ఏదీ బోనస్..?**

ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు సన్నాలకు బోనస్ ఇవ్వని ప్రభుత్వం గత వానకాలంలో కూడా మూడు నెలల తర్వాత జమచేసింది. అప్పట్లో రైతులు ఆందోళనకు దిగితే తప్ప బోనస్ జమ చేయలేదు. ఇంకా కొంతమందికి అప్పటి బోనస్ బకాయిలున్నాయని తెలిసింది. ఈ యాసంగి సీజన్‌లోనైనా విక్రయించిన సన్నాలకు, ఐదు, పది రోజుల్లోనే బోనస్ వస్తుందని రైతులు ఆశించారు. కానీ వారి ఆశలు ఈసారి కూడా నెరవేరడం లేదు. రాష్ట్ర ఖజానా అంతంత మాత్రంగానే ఉందని, పదేపదే సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్న నేపథ్యంలో సన్నాలకు బోనస్ వస్తుందా? లేదా? అన్న మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కిన విషయం తెలిసిందే. కానీ సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని చెప్పి, అదైనా క్రమంగా ఇవ్వడం లేదు. దొడ్డు రకం ధాన్యంతో కలిపి సన్న రకాలను కొనుగోలు చేస్తున్న సర్కారు, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320 చెల్లించి, బోనస్‌ను మాత్రం పెండింగ్‌లో పెడుతున్నది.



**కరీంనగర్ జిల్లాలో 87.65 కోట్ల బకాయి**

రాష్ట్రవ్యాప్తంగా బోనస్ కోసం లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రూ.87.65 కోట్ల బోనస్ రైతులకు రావాల్సి ఉంది. ఈ సీజన్‌లో కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 31,612 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం కొనుగోళ్లు జరుగగా, వీటికి ప్రతి క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.15.81 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. ఇప్పుడు సర్కారు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి సీడ్స్ కంపెనీలు సైతం క్వింటాలుకు రూ.2,500 మాత్రమే చెల్లిస్తామంటూ కొర్రీలు వేస్తున్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఇటీవల ఇదే విషయమై వివాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం బోనస్ ఇస్తే తాము కూడా మిగిలిన డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు

# పొలిటికల్ మీటింగ్సేనా?

- ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టరా?
- ఏడాదిన్నర కావస్తున్నా పట్టించుకోరా?
- రెండు నెలల్లో మంచినీరు ఇవ్వాలి
- లేదంటే జల మండలిని ముట్టడిస్తాం
- పీసీసీ ప్రెసిడెంట్‌కు పరిపక్వత లేదు
- ఎంపీ ఈటల రాజేందర్




**హైదరాబాద్ జూన్ 01(ప్రజాక్షేత్రం):**

సీఎం రేవంత్ రెడ్డికి పొలిటికల్ మీటింగ్స్ తప్పా, ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టే తీరిక లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. శనివారం ఆయన జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్లతో కలిసి జలమండలి ఎదుట ధర్నాకు దిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ.. సమస్యలతో ప్రజల కుస్తీ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఈటల మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా సమస్యలను పరిష్కరించే దిక్కు లేకుండా పోయిందని విమర్శలు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నదని, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లకు తాగునీటి సరఫరా అందించాలన్నారు. నగరం మురికి కూపంగా మారిందని, ఈ పరిస్థితి నుంచి గట్టెక్కించాలని ఆయన కోరారు. అనంతరం జలమండలి ఎండీతో ఈటల సమావేశమై మాట్లాడారు. రెండు నెలల్లో ప్రజలకు మంచినీరు ఇవ్వకపోతే జలమండలిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమని తెలిపారు. అనంతరం హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై జరిగిన సమీక్షకు ఈటల హాజరై మాట్లాడారు. వర్షాకాలం వచ్చినా ఓపెన్ నాలాలో పూడిక తీయలేదన్నారు. మునిగిపోయే ప్రాంతాలను గుర్తించి మునగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో ఈ మీటింగులో తెలపాలన్నారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్‌డీపీ) నిలిచిపోయిందని, దాన్ని కొనసాగించాలన్నారు. అనేక శాఖలను ముఖ్యమంత్రి తన వద్దే పెట్టుకున్నారని, ఆయనకు రాజకీయాలు తప్ప సమీక్ష చేయడానికి తీరడంలేదని విమర్శలు చేశారు. హైదరాబాద్ పరిస్థితి పైన పటారం లోన లోటారంలా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామంటున్నారని, ఏ నియోజకవర్గం వారికి ఆ నియోజకవర్గంలోనే ఇల్లు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. ముందుగా సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే వారికి మంజూరు చేయాలన్నారు. దూరంగా ఇవ్వడం వల్ల పేదలు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు.

# పశువుల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ కమిషనర్

**నిజామాబాద్,మే 31(ప్రజాక్షేత్రం):** బోధన్ డివిజన్ పరిధిలోని సాతాపూర్ మరియు బోర్గాం గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి పశువుల కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ క్షుణ్ణంగా శనివారం తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ పశువుల కొనుగోలుకు సంబంధించినటువంటి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో బోధన్ ఏసీపి శ్రీనివాస్,రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్,జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ తదితరులు పాల్గొనడం జరిగింది.



# గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్

- ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలి
- దేవాలయాలు, కళాశాలల్లో గోశాలలు నిర్మించాలి
- ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ

**హైదరాబాద్ జూన్ 01(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆఫీసర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని అధికారులను ఆదేశించారు. గో సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలలు ఏర్పాటు చేయాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి తనకు రిపోర్టు ఇవ్వాలని సీఎం కోరారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కెపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

# కాంగ్రెస్ వంద రోజుల్లో అరు గ్యారంటీలని అటకెక్కించింది..

- బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు
- వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది

**హైదరాబాద్ జూన్ 01(ప్రజాక్షేత్రం):**

కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీలని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు.. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు.

కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వ లేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల అర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఅర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు.

# పొగచూరుతున్న బతుకులు

- పొగాకుతో ఏటా 13లక్షల మరణాలు
- దేశంలో 25 కోట్ల మంది వినియోగం
- క్యాన్సర్‌తో కుటుంబాలు ఛిన్నాభిన్నం

**హైదరాబాద్ జూన్ 01(ప్రజాక్షేత్రం):**

దేశంలో పొగాకు వినియోగం అతిపెద్ద సమస్యగా మారింది. హానికారకమని తెలిసినా చాలామంది దీని బారినపడి ఇబ్బందులు కొనితెచ్చుకుంటున్నారు. దేశంలో 25 కోట్ల మందికి పైగా పొగాకు వినియోగదారులు ఉన్నట్టు ప్రజారోగ్య నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఏటా 13లక్షల మంది పొగాకు వినియోగం కారణంగా మరణిస్తున్నారు. దేశంలోని క్యాన్సర్ కేసుల్లో మూడింట ఒక వంతు పొగాకు వినియోగం ద్వారా సంభవిస్తున్నాయి. క్యాన్సర్‌తో పాటు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులకు పొగాకు వినియోగమే కారణమవుతున్నది.

**పొగాకు వినియోగంతో వచ్చే వ్యాధులు**

**క్రోనిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ వ్యాధి (సీవోపీడీ):** ఊపిరితిత్తుల్లో వాయుప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడం ఇబ్బంది కరంగా మారుతుంది. క్రమంగా ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తుంది.

**గుండె సంబంధిత వ్యాధులు:**

పొగాకు వాడకం వల్ల ధమనులు ఇరుకుగా మారి రక్తప్రసరణ తగ్గుతుంది. తద్వారా కరోనరీ హార్ట్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ధూమపానం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అంతేకాక రక్తం గడ్డ కట్టే అవకాశం పెరుగుతుంది. ఇది గుండెపోటుకు దారి తీస్తుంది. గుండెకు ఆక్సిజన్ **సరఫరా తగ్గించడంతో పాటు గుండె కండరాన్ని బలహీన పరుస్తుంది.**

ఊపిరితిత్తుల, నోటి క్యాన్సర్: ధూమపానం దాదాపు 85శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులకు కారణమవుతున్నది. పొగాకు వాడకంతో నోరు, గొంతు, అన్నవాహిక వంటి ఇతర క్యాన్సర్‌లకు దారి తీస్తున్నది.

**సంతానోత్పత్తిపై ప్రభావం**

ధూమపానం మహిళల సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతో పాటు గుండెపోటుకు కారణమవుతున్నది.

**పొగాకు మానేందుకు పలు థెరపీలు**

చాలా మంది యువత సిగరెట్లు తాగుతున్నారు. అది అలవాటుగా మారి జీవితాలను నాశనం చేస్తున్నది. ప్రస్తుతం పొగాకు వినియోగం మానేసేందుకు పలు థెరపీలు ఉన్నాయి. నికోటిన్ రిప్లేస్‌మెంట్ థెరపీలో భాగంగా నికోటిన్ చూయింగమ్స్ అందుబాటులోకి వచ్చాయి. కాగ్నేటివ్ బిహేవియర్ థెరపీతో బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం. గ్రూప్ థెరపీతో పొగాకు మానేసిన వారి స్టోరీలను బాధితులకు చెప్తున్నాం. వారితోనే బాధితులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నాం. కొంతమంది మహిళలు కూడా సిగరెట్లు కాలుస్తున్నారు. వారిలో సంతానోత్పత్తి సమస్యలతో పాటు పుట్టిన శిశుశులకు అవిటితనం వస్తున్నది. ప్రభుత్వం కూడా మెడికల్ కాలేజీల్లో నికోటిన్ థెరపీని స్టార్ట్ చేసింది. పొగాకు మానేయాలని అనుకునేవారు వెంటనే డీఅడిక్షన్ సెంటర్లు, సైకియాట్రిస్ట్‌లను సంప్రదించాలి.

# ముచ్కూర్ గ్రామస్తుడు హఠాత్ మరణం

**నిజామాబాద్,మే 31(ప్రజాక్షేత్రం):** భీంగల్ మండలం ముచ్చుకూర్ గ్రామానికి చెందిన కురకుల మురళి 63 సంవత్సరాలు శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో వీరబ్రహ్మేంద్రస్వామి గుడికి వస్తు మార్గమధ్యంలో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల వివరాల ప్రకారం మృతుడికి గతంలో హార్ట్ ఆపరేషన్ జరిగిందని ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు అప్పుడప్పుడు మృతుడు చేపూర్ గ్రామంలోని క్షత్రియ కాలేజీ పక్కన ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి గుడికి వచ్చి పోతుంటాడు అదే విధంగా శుక్రవారం రాత్రి గుడికి వచ్చి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు అనారోగ్య సమస్యలతో చనిపోయాడని కుటుంబీకులు అన్నారు. అతని మరణంలో ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని తన తమ్ముడు విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు






**నారాయణపురం,మే 31(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే ధనాంజనియులు మరియు స్థానిక ట్రైనింగ్ ఎస్సై కట్ట శివ శంకర్ రెడ్డి పాల్గొని శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డి వై ఎస్ ఓ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకున్నటువంటి బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను మరియు ఆటలను భాగం చేసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని భవిష్యత్తులో క్రీడా కారులుగా ఎదగడానికి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని వారు మాట్లాడటం జరిగినది. అనంతరం స్థానిక ట్రైని ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలు ధ్యానంతో ఏకాగ్రత సాధించి చదువులో రాణించాలని చిన్నప్పుడే యోగాను జీవితంలో భాగం చేసుకుని రోజు చేస్తూ ఉంటే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని క్రీడాకారులు గా ఎదగాలని ఆకాంక్షించడం జరిగినది.అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి క్రీడల అధికారి ప్రారంభించడం జరిగినది. ఆడపిల్లలు చదువులో రాణించాలని ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు బాల బాలికలు చదువుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది భార్గవి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే ధనంజనీయులు, స్థానిక ట్రైనింగ్ ఎస్సై కట్ట శివశంకర్ రెడ్డి, టైక్వాండో మాస్టర్ గుర్రం కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలువేరు సైదులు, మార్నింగ్ వాకర్స్ బద్దుల మురళి, తెలంగాణ బిక్షం, టైక్వాండో మాస్టర్ భరత్ వెంకటేష్, డాన్స్ మాస్టర్ నరేష్, రవికాంత్ చారి, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు బాల బాలికలు పాల్గొన్నారు.

## కాకర వారి వివాహ వేడుకలో ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి

**ప్రత్తిపాడు,మే 31(ప్రజాక్షేత్రం):**

ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో కాకర రాంబాబు కుమారుడు వివాహ వేడుక ఆహ్వానం మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు & నరసాపురం పార్లమెంటు పరిశీలకులు & ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని ప్రతి గడపను కనిపించిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ప్రతి కష్టంలోనూ నన్ను మర్చిపోవద్దని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం గజ్జనపూడి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడి ప్రతి విషయాన్ని తనకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి వీరబాబు,అనకాపల్లి నూకరాజు,చంద్రడా అర్జున్,చంద్రడా అచ్యుత్,బుర్రే నాగేశ్వరావు,పల్లి సత్తిబాబు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,యాళ్ల ఏసు,గజ్జనపూడి వై ఎస్ ఆర్ సి పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు







## ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి


- టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి
- ప్రతి పనిలో తమకు ఎంతో సహాయకంగా ఉండేవారు. తాసిల్దార్ అశోక్

**కొండాపూర్,మే 31 (ప్రజాక్షేత్రం):** కొండాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గా పని చేస్తున్న తొట్ల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ వేడుకలను శనివారం మారేపల్లి వేదిక గార్డెన్స్ లో మండలంలోని అన్ని కార్యాలయ అధికారులు,ఉద్యోగస్తులు పాల్గొని ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగాటీజీఐఐసీచైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి ఇన్ని రోజులు సమాజం కోసం పని చేసి వేర్వేరు ప్రాంతాలలో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉండి కూడా పనిచేసి ఎంతో గొప్ప పేరు తెచ్చుకొని చిరస్థాయిలో నిలిచారని ఆమె పేర్కొన్నారు. ఇక నుండి కుటుంబానికి సమయం ఇస్తూ వారితో సుఖ సంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలు ఎప్పుడూ ఉండాలని, చేసిన సేవ కలకాలం ప్రతి మండలం లో ప్రతి గ్రామం లో నిలిచి ఉంటుంది ఆమె ప్రసంగించారు.కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ ఎంపీడీవో తొట్ల శ్రీనివాస్ కార్యాచరణలో గాని వ్యక్తిగతంగా గాని అందరితో చాలా కలుపుగోలుగా ఉండే వాడని మండలంలో చేసే ప్రతి పనిలో తమకు ఎంతో సహాయకంగా ఉండేవారని ఇప్పుడు తమను విడిచి వీడ్కోలు తీసుకుంటున్నందుకు బాధగా ఉన్న ఉద్యోగరీత్యా అది తప్పదని ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్లకొండ ప్రభు, కొన్ని సంవత్సరాల క్రిందట ఎంపిడిఓ గా విధులు నిర్వహించిన స్వప్న,ఆర్ ఐ రాజు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి,జనరల్ సెక్రెటరీ నరసింహులు,ఏపీఓ వీరప్ప, పడమటి అనంతరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి,మండల పాత్రికేయులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ,తదితరులు పాల్గొని ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.

## నవనాథపురం వైస్ ప్రెసిడెంట్ ను సన్మానించిన గ్రామస్తులు

**నిజామాబాద్,మే 31(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ లో నవనాథపురం ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన గంధం చిరంజీవి కి శనివారం ఆలూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.నవనాథపురం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఓట్ల ద్వారా విజయం సాధించిన గంధం చిరంజీవికు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లెం మోహన్, మాజీ ఉప సర్పంచ్ దుమ్మాజీ శ్రీనివాస్, ఎంపీటీసీ మల్లేష్, కల్లెం భోజరెడ్డి, బాబురావు,రమేష్, ముత్యం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత ఉద్యోగులుగా పదవీ విరమణ పొందడం గర్వకారణం

- కామారెడ్డిలో నలుగురు అధికారుల పదవీ విరమణ
- హాజరైన కలెక్టర్,అధికారులు

**కామారెడ్డి,మే 31(ప్రజాక్షేత్రం):** క్షేత్రస్థాయిలో అదికారులుగా చేరి ఉన్నత ఉద్యోగులుగా ఎదిగి పదవీ విరమణ పొందడం గర్వకారణమని కలెక్టర్ ఆశిష్‌సాంగ్వాన్ అన్నారు.కామారెడ్డి జిల్లాలో వివిధ ఉన్నతాధికారులు నలుగురు శనివారం ఉద్యోగ విరమణ చేయడంతో వారిని సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.పదవీ విరమణ పొందిన అనంతరం సమయాన్ని పూర్తిగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు.కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్,ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్,కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి ,కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ... కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులు గా పదోన్నతి పొంది 30 సం. లకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు..అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు.తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు.






## నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలే

**నిజామాబాద్,మే 31(ప్రజాక్షేత్రం):** జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల ప్రకారం ఆర్మూరు పట్టణంలో ఏసీపి వెంకటేశ్వర్ సీఐ సత్య నారాయణ ఆర్మూర్ వ్యవసాయ అధికారి తో కలిసి ఆర్మూర్ లో సీడ్స్ షాప్ లో ఫర్టిలైజర్ ను సీడ్స్ లను శనివారం పరిశీలించారు.నారాయణ అండ్ బ్రదర్స్,ఆదిత్య సీడ్స్, బాలాజీ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్,శ్రీనిధి ఏజెన్సీ సీడ్స్,శ్రీ వెంకటేశ్వర సీడ్స్, భాస్కరా ఏజెన్సీ ,సుధా ఆగ్రో ఏజెన్సీ షాపులలో స్టాక్ రిజిస్టర్,డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్,తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు,కాలం చెల్లిన విత్తనాలు,కాలం చెల్లిన పురుగుమందులు,నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీడ్స్ యజమానులకు హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు,ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు,నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి.

- ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా బక్రీద్ శుభాకాంక్షలు.
- ఎస్సై భరత్ కుమార్ రెడ్డి.

**కొండాపూర్,మే 31 (ప్రజాక్షేత్రం):** బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సిఐ వెంకటేశం,ఎస్సై భరత్ కుమార్ రెడ్డి ముస్లిం మత పెద్దలను కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేసి సూచించారు. ప్రజలు శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని, మతసామరస్యాన్ని పాటించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసులు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా, పోలీసులు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వంపై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు

- కేసు డైరీ నెంబర్ 124787/IN/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైంది
- మనుషుల్ని చంపేసినా పట్టించుకోరా
- తెలుగుశక్తి అధినేత బి.వి.రామ్

**విశాఖపట్నం,మే 31(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వంపై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ తెలిపారు. కేసు డైరీ నెంబర్ 124787/IN/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైంది అన్నారు. శనివారం హోటల్ మేఘాలయలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తనపై దాడి జరిగి మూడు వారాలు అయినప్పటికీ పోలీసులు గాని, ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారి అనుచరులు వంద మందికి పైగా నాపై దాడికి పాల్పడ్డారు. గాజువాక పోలీసులకు పిర్యాదు చేసిన , పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేసు నమోదు చేయలేదు సరికదా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం దృష్టి కూడా తీసుకోలేనప్పటికీ కనీసం చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసాను. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే తప్పు అయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం కలిగింది మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

**దాడిసూత్రదారి**

**పల్లా ముఖ్య అనుచరుడు మురళి***

పల్లా శ్రీనివాస్ ముఖ్య అనుచరుడు మురళి నాపై దాడికి సూత్రదారి అని, మిగతా వాళ్లని ప్రేరేపించి. పురిగొల్పి నాపై దాడి చేయించారని చెప్పారు. ప్రసాదుల శ్రీనివాస్ ప్రమేయం కూడా వుంది అన్నారు. పల్లా శ్రీనివాస తో పాటు వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2019 నుండి 2024 వరకు మురళి ఎక్కడ వున్నాడు. మహానాడు అతనే నిర్వహించానని ప్రచారం చేసుకుంటున్నాడు. మురళి మీద టిడిపి డిపెండ్ అయింది అంటే సిగ్గు చేటు. ఇతను గతంలో వైసిపి కి పని చేసాడు. ఇప్పుడు టిడిపి లో వున్నాడు. ఏ పార్టీ అధికారంలో వుంటే అందులోకి వచ్చేస్తాడు అని బి.వి.రామ్ ఆరోపించారు. సోమవారం లోగా సిసి కెమెరా ఫుటేజ్ బయట పెట్టాలని, వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రభుత్వం పై యుద్ధం చేయబోతున్నాను.నిరంతర పోరాటం ఉంటుందన్నారు.



# భూ భారతిపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

**అధికారులు క్షేత్ర పర్యటన చేయాలి:కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




**కామారెడ్డి,మే 31(ప్రజాక్షేత్రం):**ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా,పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు,సీనియర్ అసిస్టెంట్లు,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు తో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.వచ్చే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని,క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్,కామారెడ్డి ఆర్డీఓ వీణ,తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగామహారాణి అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి

**బాపట్ల,మే31(ప్రజాక్షేత్రం):**

బాపట్ల పట్టణంలోని కాపు కల్యాణ మండపం నందు శనివారం సాయంత్రం 4 గం.లకు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు మాట్లాడుతూ ధైర్య, సాహసోపేతాలతో మాల్వ సామ్రాజ్యాన్ని పరిపాలించిదని,స్త్రీ అంటే కేవలం వంటింటికే పరిమితం కాకుండా విజయవంతమైన పరిపాలన అందించి, పేర్కొన్నారు. కార్యక్రమ కో కన్వీనర్ సుజాతమాట్లాడుతూ మొగలులు,బ్రిటిష్ వారు మనదేశాన్ని పరిపాలిస్తున్న ఆ అసమయంలో,భర్త యుద్ధంలో చనిపోతే,అధైర్య పడకుండా శత్రువులను ఎదుర్కొని,తన రాజ్యాన్ని రక్షించుకొన్న వీర మహిళా అహల్య బాయి హోల్కర్ అని కొనియాడారు.జిల్లా కార్యదర్శి కొత్రా రామకృష్ణ మాట్లాడుతూ మహిళ అయినప్పటికీ తన జీవితంలో ఎన్నో ప్రయాసలకోర్చి కష్ట కాలంలో తన మల్వా రాజ్యాన్ని కాపాడి ధీరవనీతగా నిలబడిందని అన్నారు.రాష్ట్ర మహిళా మోర్చా కన్వీనర్ స్వరూపరాణి మాట్లాడుతూ దిరవనీత అహల్య భాయి మందరికి ముఖ్యంగా మహిళందరికి ఆదర్శవంతురాలని పేర్కొన్నారు.అంతేకాకుండా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పి,ఇండోర్ విమానాశ్రయానికి దేవి అహల్య భాయి హోల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, బాపట్ల పట్టణ నాయకులు పాల్గొన్నారు.






## మునిదేవుని పల్లిలో లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ.

**కొండాపూర్,మే 31 (ప్రజాక్షేత్రం):**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ నేతలు అన్నారు.శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ నాయకులు,రామచందర్, నవీన్, రమేష్, గురుస్వామి పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.




## పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎం ఈ ఓ సుంకోజు భాస్కర్

**వలిగొండ,మే 31(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ మండలంలోని ఉన్నత పాఠశాలకు ఉచిత పార్టీ పుస్తకాలను కేంద్రంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్,గులాం జిలాని,గంద్రమళ్ళ స్వామి రాజ్యేములకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్,టేకులసోమరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కనకదుర్గ,ఆరూర్ పాఠశాల ఉపాధ్యాయులు చండీ ప్రసాద్,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్తమ్మ మరిడిమాంబ పండుగ మహోత్సవం.

**పసుపు కుంకుమలు సమర్పించుకోవడానికి. ఏర్పాట్లు**



**సింహాచలం,మే 31(ప్రజాక్షేత్రం):**అప్పన్న సోదరి 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం.ఆదివారం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకట్రావు తెలిపారు.పండుగ మహోత్సవంలో భాగంగా అమ్మవారిని తెల్లవారుజామున సుప్రభాతం మేలుకొలుపు ఆరాధన గావిస్తామన్నారు. అనంతరం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. కావున భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకొని. మొక్కుబడులు తీర్చుకోవచ్చునున్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దరడముతో పాటు భారీగా విద్యుత్ దీపాలను చేస్తున్నావని అమ్మవారిని. వివిధ రకాల పుష్పాలతో అలంకరించినట్లు చెప్పారు. భక్తులకు మంచినీరు మజ్జిగ ప్రసాదాలు అందజేస్తున్నామన్నారు.. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు జాయింట్ సెక్రెటరీ బలిరెడ్డి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రంపల్లిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా,మే 31 (ప్రజాక్షేత్రం):**

చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామములో NTR భరోసా పెన్షన్ కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. వీరితోపాటు చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు.



# ఇందుర్తిలో ముగిసిన చిరుతల రామాయణం నాటక ప్రదర్శన..

- భక్తులకు మహాఅన్న ప్రసాదం ఏర్పాటు..
- సీతారాముడు వేషధారణలో ఆకట్టుకున్న భార్యాభర్తలు...
- సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కళాకారులు..

**చిగురుమామిడి మే 31(ప్రజాక్షేత్రం):**

చిరుతల రామాయణం నాటక ప్రదర్శనలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇందుర్తి కళాకారులు భార్య భర్తలు పులి కిషన్ అంజలి ఇద్దరు రాముడు సీత వేషధారణలో ఆట,పాట మాటతో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుని ఆలోచింపజేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీరామ బ్రహ్మంగారి భక్తమండలి కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వృధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని కళాకారులు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,కళాకారులు గట్టు లచ్చయ్య,పులి కిషన్, చింతపూల కనకయ్య,జంగ కొమురయ్య, పులి అంజలి, చింతపుల ఈశ్వరయ్య,గుడికందుల రాములు,గట్టు భాస్కర్,గట్టు మొగిలి,చింతపూల రవీందర్ చింతపూల సాయిలు చింతపుల రమేష్,శంకర్,కుట్ల మొగిలి కుట్ల కొమరయ్య,జంగ నరసయ్య,భీమర లక్ష్మణ్,గట్టు జనార్ధన్,గట్టు రిషి గౌడ్,బుర్ర కుమారస్వామి,సంపత్, నరసయ్య,తదితరులు వివిధ రకాల వేషధారణలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.








## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల,మే 31(ప్రజాక్షేత్రం):**బాపట్ల పట్టణంలోని 24వ వార్డు ఇమ్మడిశెట్టివారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుట్టుబోయిన రమేష్ మరియు అదికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అంజయ్య కు ఘన సన్మానం

**వలిగొండ,మే 31(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన,జాడ అంజయ్య, మచ్చ గిరి గుట్టపై గత 30 సంవత్సరాల నుండి గవర్నమెంట్ ఎంప్లాయ్ గా సేవలు అందిస్తూ భక్తుల మందనలు పొందిన వ్యక్తిగా ఈరోజు తన పదవి విరమణ సందర్భంగా అతను ఈరోజు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి సెలబద్రి మోహన్ బాబు,ఆలయ ధర్మకర్తలు ఆవుల సత్యనారాయణ,ఆలయ పూజారులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ పల్లె మల్లారెడ్డికి ఘన సన్మానం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ**

**నారాయణపురం,మే 31(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం పట్టణ శాఖ సిపిఐ కార్యదర్శిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ పల్లె మల్లారెడ్డి కి శుభాభినందనలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ ఈరోజు సిపిఐ కార్యాలయంలో శాలువా కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్,సిపిఐ,భవిష్యత్తులో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,రుద్ర రాములు,అంతటి స్వామి గౌడ్,పత్రిక విలేఖరి సింగం కృష్ణ, నారగోని స్వామి,మాధగోని బాలరాజు,మురారి శెట్టి వెంకటయ్య,నర్సిరెడ్డి,దోర్నాల బిక్షపతి,గుండమ్మల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి మాట తప్పకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

**మొయినాబాద్,మే 31 (ప్రజాక్షేత్రం):**మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ మొదటి విడతలో 19 మందికి,ఈ రోజు 22 మందికి ప్రొసిడింగ్ పత్రాలను ఇందిరమ్మ కమిటీ,గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ సెక్రటరీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది.ప్రొసిడింగ్ పత్రాలను అందుకున్న పేదలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం మెచ్చుకుంటూ అందుకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కన్న తల్లిలాంటిది ప్రతి పేద వాడి కలను నిజం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గ్రామంలో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.



# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై ఆరోపణలు ఖండించిన ఆలయ కమిటీ

**సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన కమిటీ సభ్యులు**

**శంకర్ పల్లి మే 31(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై ఆరోపణలు చేసిన శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ (సతీష్) వ్యాఖ్యలను ఆలయ కమిటీ సభ్యులు ఖండించారు. ఈ సందర్భంగా వారు ఆలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ మే 28వ తేదీన పల్లు ప్రతికలో ప్రచురించిన మహిళా భక్తులపై పూజారి దురుసుతనం వార్తలు నిజాలు కావని, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ వారికి చెప్పి వార్తలు రాయించాడని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. స్వామివారి అభిషేకానికి రూ. 201 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇస్తామని, ప్రతినెల పౌర్ణమి, ప్రతి సోమవారం, పండగల పర్వదినాలలో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చినప్పుడు అభిషేకాలను రద్దుచేసి, రూ. 50 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇచ్చి, చెంబు నీళ్లను ఇస్తామని తెలియజేశారు. అంతేకాకుండా ఆలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ కొరకు గుడి దగ్గరలో ఎకరా భూమిని లీజుకు తీసుకున్నామని, ఆ భూమికి అద్దెను చెల్లిస్తున్నామని, ప్రతి వాహనానికి పార్కింగ్ రుసుము రూ. 20 రసీదు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం 2025 ఫిబ్రవరి 5వ తేదీన పీఠాధిపతి మరకత ఆలయానికి వస్తే నరేష్ కుమార్ తన ఫోటోను ఎడిట్, మార్ఫింగ్ చేసి పత్రికలలో సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నాడు. ఒక ఆలయానికి నామకరణం చేయాలన్న శాస్త్ర ప్రకారం ఏ పేరును నిర్ణయించాలో అధికారం పీఠాధిపతులకు వేద పండితులకు శాస్త్రాలు చదివిన శాస్త్ర పండితులకు మాత్రమే అర్హత ఉంటుంది నామకరణం నరేష్ కుమార్ శ్రీకారం చేసినాడని చెప్పుకోవడం దినపత్రికలలో ప్రచురించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలయానికి నామకరణం చేయాలంటే శాస్త్రాలు, వేదాలు, పంచాంగ పరిజ్ఞానం తెలిసి, చదివి ఉండాలి. మరి ఎక్కడ వేదాలు చదివాడు. నరేష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు సమాజానికి తెలుపాలని కోరారు. పురాతన ఆలయానికి నామకరణం చేయాలంటే ఆగమశాస్త్రాలు తెలిసి ఉండాలి. నరేష్ కుమార్ కు ఆగమ శాస్త్రాలు తెలుసా అని ప్రశ్నించారు? మేము దేనికైనా రెడీగా ఉన్నాము. నరేష్ కుమార్ ఆలయాన్ని అభివృద్ధి చేశాను అని గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆలయం ఆవరణలో రిటైర్డ్ పోలీసు అధికారి సుంకర సత్యనారాయణ షెడ్డును నిర్మించారు. నరేష్ కుమార్ షెడ్డును నేనే వేయించానని బయట ప్రచారం చేసుకుంటున్నాడు. మొదట నరేష్ కుమార్ ఆలయంలో ఉన్నప్పుడు మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఆలయ కమిటీ, గ్రామస్తులంతా కలిసి బయటకు పంపి వేయడం జరిగిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీ ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం నాలుగవ కమిటీ ఉన్నది. 2013 నుండి దయాకర రాజు ఆలయంలో సభ్యుడిగా ఉన్నాడు. అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజును ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆలయం తరపున ప్రచారానికి మాత్రమే నియమించామని తెలిపారు. మొదట దయాకర రాజును ఆలయ జిల్లా చైర్మన్ గా, రాష్ట్ర చైర్మన్ గా, జాతీయ చైర్మన్ గా నియమించి ప్రచారం చేయించామని, విదేశాలలో మరకత శివాలయం ప్రాముఖ్యతను వివరించడానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర రాజును నియమించామని వారు పేర్కొన్నారు. దయాకర్ రాజు నిజాయితీ నిబద్ధలతో కూడిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆలయం అన్ని వైపులా సీసీ కెమెరాలు పెట్టించామని, ఈనెల అమావాస్య రోజున ఆలయానికి వచ్చిన భక్తులను ఎవ్వర్నీ కూడా ఇబ్బందులకు గురి చేయలేదని, కించపరిచలేదని దినపత్రికల్లో వచ్చిన వార్తలన్నీ పచ్చి అబద్ధాలని ఆరోపించారు. వాస్తవాలు, నిజా నిజాలు తెలుసుకొని విలేకరులు వార్తలు రాయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గత భారీ వర్షాలకు రోడ్డు గుంతలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ డాక్టర్, కాజా పాషా హాస్పిటల్, ముందల గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భారీ గుంత పడింది. అయినప్పటికీ పంచాయితీ సిబ్బంది, ఆర్ అండ్ బి సిబ్బంది ప్రతిరోజూ చూస్తూనే ఉన్నారు, కానీ దాని మరమ్మత్తులు చేయడంలో మాత్రం ముందుకు రావడం లేదు, దీంతో మెడికల్ షాప్ యజమాని తమ షాపుకు మెడికల్ మందులకు వచ్చేవారు ఎప్పుడు ఈ గుంతలో, పడతారోనని యజమాని ఆందోళన చెందుతున్నారు, ఈ విషయమై అధికారులకు యజమాని విన్నవించినప్పటికీ కూడా ఎవరు పట్టించుకోకపోవడంతో తమకు చాలా ఇబ్బందిగా మారిందని మెడికల్ సిబ్బంది యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వర్షాలకు కురిసిన ఈ గుంతలను వెంటనే పూడ్చి చేయవలసిన అధికారులు, తమకేమీ పట్టనట్లు దివ్యవాణించడంతో అనేక ఇబ్బందులకు ఎదురవుతున్నామని వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది లేదా రోడ్, అండ్ బిల్డింగ్ అధికారులు, చొరవ చూపి వర్షానికి, పడిన గుంత ను వెంటనే పూడ్చివేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.







# ఆపరేషన్ కాగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- చేవెళ్ల పట్టణ కేంద్రంలో జన సేవాదళ్ కవాతు ర్యాలీ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతురావు

**చేవెళ్ల మే 31(ప్రజాక్షేత్రం):** ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర జన సేవాదళ్ శిక్షణ శిబిరం ఆరు రోజులపాటు జరిగింది. శనివారం జనసేవ దళ్ శిక్షణ శిబిరం ముగింపు సభ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని శంకర్ పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఆపరేషన్ ఖగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హే మంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని మతోన్మాదం పేరుతో మతోన్మాద మూకలు చెలరేగిపోతున్నాయని ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదరికం పెరిగిందని నిరుద్యోగం పెరిగిందని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని దీని ద్వారా పరోక్షంగా ప్రజలపై పన్నుల భారం పడుతుందని పెరుగుతున్న అధిక ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రబులింగం టి రామకృష్ణ ఆర్ యాదగిరి జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ కో కన్వీనర్ అనిల్ కుమార్ ఇన్స్ టక్ట ర్ మురళి మోహన్ కర్ణ కుమార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్య నారాయణ చందు యాదవ్ నాలుగు మండలాల కార్యదర్శిలు ఏం సత్తిరెడ్డి సుధీర్ కే శ్రీనివాస్ నక్క జంగయ్య శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి గండిపేట్ మండల కార్యదర్శి స్వామి ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మీనాక్షి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ రైతు సంఘం నాయకులు సుభాన్ రెడ్డి సుధాకర్ గౌడ్ బి కె ఎమ్ యు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు శివ బాబురావు జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలి
- ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31(ప్రజాక్షేత్రం):** ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్య దర్శి మాల చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా ఫీజులు దోపిడి చేస్తున్నాయని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పన్ పాఠశాలలను నిషేధిస్తామని గొప్పలు చెప్పారని గుర్తు చేశారు, కాని చేవెళ్లలో పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా సీబీఎస్సీ కార్మికులం ఒలాపియాడ్, పేరుతో, పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు మా పాఠశాలల్లోని కొనాలని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల దోపిడి అరికట్టకుంటే, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుంటే, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

తెలంగాణ బ్యూరో, ప్రజాక్షేత్రం:

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం డీకే రోడ్డులోని అమీర్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల పునఃప్రారంభం నాటికి చేపట్టాల్సిన మరమ్మతు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆశీర్వాదం, తహసీల్దార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ డాక్టర్ శాంతా రాథోడ్, హెచ్ఎంలు సుధారాణి, అనీలా, మదర్స్ కమిటీ చైర్‌పర్సన్ రోజా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**చైర్మన్ గిరిధర్ రెడ్డి**

**జహీరాబాద్, ప్రజాక్షేత్రం :**

రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలోని పిచెర్యగడి, మన్నపూర్, అనేగుంట గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న ఇళ్ల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి పనులు చేపడుతూనే మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పూర్తి పారదర్శకత ఉంటుందని, ఎటువంటి అవినీతికి తావు ఉండదని హామీ ఇచ్చారు. కాగా, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరగడంతో ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొన్నది. లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఆర్డీఓ రాంరెడ్డి, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, రామలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముభీన్ తదితరులు పాల్గొన్నారు.



# తూంకుంటలో ఆక్రమణలు నేలమట్టం

**మేడ్చల్, ప్రజాక్షేత్రం :**

తూంకుంట మున్సిపల్ పరిధిలోని ఆక్రమణకు గురైన పార్కు స్థలంలో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. నార్త్ పార్క్ వెంచ్‌లో కొందరు వ్యక్తులు ఆక్రమించిన సుమారు 2,200 గజాల పార్కు స్థలంతో పాటు, ప్రజలకు చెందిన 4 ప్లాట్లు, 30 ఫీట్ల రోడ్డును హైడ్రా కూల్చివేసింది. ఆక్రమణదారులు ప్రహరీ గోడలు నిర్మించడంతో పాటు గదులు కూడా నిర్మించారు. దీంతో నార్త్ పార్క్ అవెన్యూ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక మున్సిపల్ కమిషనర్, హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా ఇన్‌స్పెక్టర్ నరేశ్, టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో ఆక్రమణకు గురైన ప్రాంతంలో దాడులు నిర్వహించి నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ చర్యలతో కాలనీవాసులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులు, స్థలాలకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు హెచ్చరించారు. కబ్జాలు, ఆక్రమణలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.



# చినుకొచ్చినా చింతలేకుండా..

- నాలాల్లో నీరు ప్రజాక్షేత్రంగా ప్రవహించాలి
- అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశం

**తెలంగాణ బ్యూరో, ప్రజాక్షేత్రం :**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాల్లో నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రవహించేలా చూడాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో స్వల్ప వర్షాలకే వరదలు వస్తున్నాయని, భారీ వర్షాలు కురిస్తే మరింత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు. శనివారం హైడ్రా కార్యాలయంలో ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు ముంపునకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**సమస్య ఉంటే..**


నాలాల్లో సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రంగనాథ్ అధికారులకు తెలిపారు. నాలాల ఆక్రమణలో నివాసాలు ఉంటే పరిష్కార మార్గాలు చూద్దామని, ఇతర నిర్మాణాలుంటే తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా సమాచారం ఇవ్వాలని, తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ప్రాంతాల వారీగా నాలాల సమస్యలను గుర్తించాలని, స్పష్టమైన అవగాహనతో ఉంటే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువుల పునరుద్ధరణతో పాటు నాలాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని, కబ్జాల నివారణపై హైడ్రా దృష్టి సారించిందని పేర్కొన్నారు. నాలాలు కుదించుకుపోవడం, ఆటంకాలు ఏర్పడటం లేదా ఆక్రమణలకు గురికావడం వంటి వివరాలు తెలియజేయాలని కోరారు. దీనికి సంబంధించి నివేదిక రూపొందించాలని సూచించారు.

# ఇంకా 28 రోజులే.. విష్ణు స్పెషల్ పోస్ట్

జూన్ 27న 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో హీరో మంచు విష్ణు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇప్పుడది వైరల్ అవుతోంది. 'ఇంకా కేవలం 28 రోజులు మాత్రమే మిగిలి ఉంది. నేడు చెన్నై వీధుల్లో కన్నప్ప గర్జించనున్నాడు. తమిళ మీడియా ముందు ఇప్పటివరకు చూడని అన్‌సీన్ ఫుటేజ్‌ని ప్రదర్శించనున్నాం. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అంటూ విష్ణు అందులో రాసుకొచ్చాడు. భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారాగణం ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.






# నేను క్షమాపణలు చెప్పను

తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలకు గానూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ స్పందించారు. తాను క్షమాపణలు చెప్పబోనన్నారు. తప్పు చేసి ఉంటేనే తాను క్షమాపణలు చెప్తానని అన్నారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ప్లీజ్ ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు అని మనవి చేస్తున్నాను' అంటూ కమల్ హాసన్ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానంటూ ఆయన వ్యాఖ్యానించారు.





# పాముతో థియేటర్‌లోకి వచ్చిన మహేశ్ అభిమాని

ఖలేజా సినిమా రీరిలీజ్ సందర్భంగా ఓ అభిమాని చేసిన పని ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఓ అభిమాని ఓవరాక్షన్‌తో మిగతా ఫ్యాన్స్ హడలిపోయారు. అయితే, విజయవాడలోని ఓ థియేటర్‌లో ఖలేజా మూవీని చూసేందుకు వచ్చిన ఓ అభిమానిఏకంగా నిజమైన పాము పిల్లతో థియేటర్లోకి తీసుకువచ్చాడు. మొదట అది రబ్బర్ పాము అని లైట్ తీసుకున్న అభిమానులు, ఆ తరువాత నిజమైన పాము అని తెలియడంతో అక్కడి నుంచి అంతా ఉరుకులు పరుగులు పెట్టారు. థియేటర్ యజమానికి ఈ విషయం తెలియడంతో అతడిని బయటకు పంపించేశారు. ఈ ఘటనతో థియేటర్‌లో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

# ఫన్నీగా అనిపిస్తోంది

పూరి సేతుపతి అంటూ రాబోతున్న ప్రాజెక్టులో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే కూడా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో రాధికా ఆప్టే తాజాగా స్పందించింది. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదంటూ ఆమె సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయన్నారు. అదేవిధంగా ఫన్నీగా కూడా అనిపిస్తున్నాయన్నారు. ప్రముఖ డైరెక్టర్ పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా నిర్మించబోతున్న ఈ చిత్రం ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతదంటూ టాక్ వినిపిస్తోంది.

# వీసీ ఫస్ట్ లుక్ అదుర్స్



బ్లాక్ బస్టర్ సినిమాలు చేస్తూ స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్ కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా ప్రధాన పాత్రలో నటించిన వరలక్ష్మి శరత్ కుమార్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశాం. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కిస్తున్నాం. మనం చేసే ప్రతి చర్యకి ఫలితంగా అదే తిరిగి మనకే వస్తుంద కాన్సెప్ట్ తో, హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్తగా చూపించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది." అని చెప్పారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవ రెడ్డి, ఆదిపర్వం వంటి వినూత్న చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు. నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం , అమిత్, దిల్ రమేష్, రాజశ్రీ నాయర్, సింగపూర్ బాలకృష్ణ, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీహర్ష కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330